
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 186 | గురువారం 12 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# పెట్టుబడులే లక్ష్యం.. అభివద్ధే అజెండా

**303 ఒప్పందాలు.. రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు**

**సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు సమగ్ర ప్రజెంటేషన్**



**(అంకుశం, విశాఖపట్నం, నవంబర్12):**

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివద్ధి ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ఆవిష్కరించారు. పరిశ్రమలు, ఇంధనం, ఎలక్ట్రానిక్స్, రక్షణ, అంతరిక్షం, డేటా సెంటర్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేలు, సాగునీటి రంగం ఇలా అన్ని అంశాల్లో రాష్ట్రానికి ఉన్న అవకాశాలు, ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు, ఇప్పటికే సాధించిన పురోగతిని గణాంకాలతో సహా సీఎం వివరించారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులోనే 303 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నట్లు ప్రకటించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన రూ.22.60 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు ఇవి అదనం అని అన్నారు. దీంతో రాష్ట్రానికి వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనలు రూ.32.49 లక్షల కోట్లకు చేరాయని సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ పెట్టుబడులను కేవలం ప్రతిపాదనలకే పరిమితం చేయకుండా, క్షేత్ర స్థాయిలో పరిశ్రమల స్థాపన, ఉత్పత్తి, ఉపాధి కల్పన దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజెంటేషన్‌లో స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు వాటిని కార్యరూపంలోకి తీసుకురావడంపై ప్రభుత్వం దష్టి పెట్టినట్లు సీఎం వివరించారు. సదస్సుకు ముందు జూన్ 2024 నుంచి రాష్ట్రానికి రూ.22.60 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వీటిలో రూ.17.10 లక్షల కోట్ల విలువైన - మిగతా2లో



## 'సీమ'లో ప్రాజెక్టును ఏర్పాటు చేయండి

**రిసాల్వెన్ సంస్థ సీఈవో పరాగ్ శర్మకు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి**

**(అంకుశం, విశాఖపట్నం, నవంబర్12):**

రాయలసీమ పునరుత్పాదక ఇంధన జోన్ (అనంతపురం, కర్నూలు, కడప) లో రౌండ్--ది--క్లాక్ విండ్ -- సోలార్ -- బీఈఎస్ఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాల్సిందిగా రిసాల్వెన్ సంస్థ సీఈవో పరాగ్ శర్మతో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో పరాగ్ శర్మతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 2025 పార్టనర్ షిప్ సమ్మిట్ లో 1 గిగా వాట్ ఎంవోయూ నుంచి 180 మెగావాట్ల విండ్ ప్రాజెక్టు, నేటి ఎంవోయూ వరకు ఏపీలో రిసాల్వెన్ స్థిరంగా ఎదుగుతున్నందుకు కతజ్ఞతలు తెలిపారు. సకాలంలో ప్రాజెక్టు అమలుకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటివరకు 12.62 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ స్టోరేజ్ ను ఆమోదించింది, దాని 25 జీడబ్ల్యూహెచ్ లక్ష్యంలో సగం ఇంకా అందుబాటులో ఉందని చెప్పారు. రిసాల్వెన్ సీఈవో పరాగ్ శర్మ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో - మిగతా2లో



## తొలి రోజు రూ. 1.57 లక్షల కోట్ల పెట్టుబడులు

**విశాఖ సీఐఐ సదస్సు తొలిరోజు ఒప్పందాలు**

**(అంకుశం, విశాఖపట్నం, నవంబర్12):**

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సు తొలిరోజు గురువారం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. 30 ఒప్పందాల ద్వారా రూ. 1,57,607 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 52,956 ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రెన్యువబుల్ ఎనర్జీ, ఇన్ ఫ్రా, ఏరో స్పేస్, హెల్త్ కేర్, టూరిజం రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. మెగా ఇంజనీరింగ్ సంస్థ 3 ఎంఓయుల ద్వారా రూ.39,400 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా 12,940 ఉద్యోగావకాశాలు రానున్నాయి. రష్మీ మెటలర్జికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.18,500 కోట్లు, క్లీన్ మ్యాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.41వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి. యునైటెడ్ టెలికం లిమిటెడ్ రూ.9,053 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం - మిగతా2లో





## మహిళా క్రికెట్ కేంద్రం అనంత


**మహిళా క్రికెట్ లో రాణించి కీర్తి ప్రతిష్టలు తీసుకురండిలి**

**అనంతలో ముగిసిన మహిళా క్రికెట్ ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ కార్యక్రమం**


**జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళ క్రికెటర్లుహాజరు క్రికెట్ చరిత్రలో రికార్డు**

**మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్.డీ.టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ**









# మహిళా క్రికెట్ కేంద్రం అనంత



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధిఅనంతపురం, నవంబరు 12** మహిళా క్రికెట్ విలీనం కాకముందు అనంత పురము మహిళా క్రికెట్లో ఒక వెలుగు వెలిగిందనిఒకప్పుడు మహిళా క్రికెట్ కేంద్రం బిందువు అనంతపురం అని అనంతపురం జిల్లాలో మొట్టమొదటి మహిళా క్రికెట్ కార్యాలయం జాతీయస్థాయిలో అనంతపురంలో ఉందని సంజీవరెడ్డి స్టేడియంలో మహిళా క్రికెట్ కార్యాలయం నిర్మించిన ఘనత జిల్లాకు ఉందని జిల్లాలో ఎంతోమంది మహిళా క్రికెటర్లు రాష్ట్ర స్థాయికి జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించారని మచ్చా రామలింగారెడ్డి అన్నారుమహిళా క్రికెట్ లో జిల్లా యువ మహిళా క్రికెటర్లు రాణించి జాతీయ రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అనంతపురం జిల్లా నుంచి అనూష రెడ్డి భారత జట్టుకి ప్రాతినిధ్యం వహించడం జిల్లాకు గర్వకారణం అని ఆర్డిటి ఆధ్వర్యంలో జాతీయ క్రికెటర్ తయారైందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని మచ్చా రామలింగారెడ్డి గుర్తు చేశారు జిల్లాలో మహిళా క్రికెటర్ల ప్రతిభకు కొరతలేదని గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభ ఉన్న మహిళా క్రికెటర్లకు యువ క్రికెటర్లు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహము గుర్తింపు లేకపోవడం వల్ల వారి ప్రతిభ వెలుగులోకి రావట్లేదు అని అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ క్రికెటర్లు రాబోవు రోజుల్లో క్రికెట్ లో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి మహిళా క్రికెటర్లు ఎదిగి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆర్డిటి సంస్థ ఇస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్క యువ క్రికెటర్ ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం జరుగుతున్నదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా క్రికెట్ టాలెంట్ హంట్ ముగింపు సమావేశంలో మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన మహిళా క్రికెట్ టాలెంట్ హంట్ రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండవ దశలో అండర్ 15, అండర్ 18 సత్యసాయి అనంతపురం జిల్లాకు చెందిన మహిళ క్రికెటర్లు పాల్గొన్నారు వారి ప్రతిభని సెలెక్టర్లు గమనించారని అంతకు ముందు నిర్వహించిన మొదటి విడతలో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్ లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి మంచో ఫెర్రర్ లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచో ఫెర్రర్ గారు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ మహిళా క్రికెట్ సెలక్షన్లు అండర్ 15, 18 అనంతపురం సత్యసాయి జిల్లాల మహిళా క్రికెటర్ల కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు రాధిక , హరినాథ్ రెడ్డి, వెంకటేష్ ఆర్డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె.ప్రవీణ్, యుగంధర్, విజయ రాజు తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మహిళా క్రికెటర్ల న ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతాము అని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియం ను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూ, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం మచ్చా రామలింగా రెడ్డి అండర్ 15, 18 యువ మహిళా క్రికెటర్లను అనంతపురం జిల్లా యువ క్రికెటర్లను పరిచయం చేసుకొని లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్ లు హరినాథ్ రెడ్డి, ఇనైతుల్లా, కృష్ణారెడ్డి, రాజశేఖర్, సాల్మన్, భాను తదితరులు పాల్గొన్నారు ఈ ఎంపిక ప్రక్రియలో పెద్ద ఎత్తున మహిళా క్రికెటర్ లు పాల్గొన్నారు.

# నెలకు రూ.20 వేల జీతం నుంచి రూ.1.4 కోట్ల ఆదాయం!



ఉన్నత విద్య, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం, భారీ వేతనాలతో కూడిన కార్పొరేట్ ఉద్యోగాలు.. ఇవే విజయానికి ఏకైక మార్గాలనే సంప్రదాయ ఆలోచనలకు భిన్నంగా ఓ 22 ఏళ్ల యువకుడి ప్రయాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నెలకు కేవలం రూ.20 వేల సగటు ఆదాయంతో కెరీర్‌ను ప్రారంభించి గత ఏడాది కాలంలో రూ.1.4 కోట్లకు పైగా సంపాదించినట్లు అతడు వెల్లడించాడు. ఈ వివరాలు సామాజిక మాధ్యమ వేదిక రెడ్డిట్‌లోని కమ్యూనిటీలో పంచుకున్న పోస్టు ద్వారా వెలుగులోకి వచ్చాయి.

### ఇంటర్మీడియట్ తర్వాతే ఉద్యోగం..

సదరు యువకుడు 12వ తరగతి (ఇంటర్) పూర్తయిన వెంటనే ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించినట్లు తన పోస్టులో పేర్కొన్నాడు. అదే సమయంలో ఒక టైర్-3 కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ) చదువును కొనసాగించాడు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే, మరోవైపు డైరెక్ట్ రెస్పాన్స్ కాపీరైటింగ్‌పై పట్టు సాధించేందుకు పుస్తకాలు, ఆన్‌లైన్ కోర్సులను ఆశ్రయించాడు. ప్రారంభంలో పెద్దగా ఆదాయం లేకపోయినా క్రమంగా తన నైపుణ్యాలను పెంచుకున్నట్లు తెలిపాడు. కేవలం ప్రకటనలు రాయడానికే పరిమితం కాకుండా ప్రొడక్ట్ రీసెర్చ్, మార్కెటింగ్ ఫన్నెల్స్, ఫన్నెల్ ఎకనామిక్స్, రిక్రూట్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో అనుభవం సంపాదించాడు. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లోని క్లయింట్లతో వృత్తిపరమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి లింక్డ్‌ఇన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకున్నట్లు వివరించాడు.

### అమెరికా కంపెనీతో అంతర్జాతీయ అవకాశం

ప్రస్తుతం అమెరికాకు చెందిన ఓ సప్లిమెంట్ బ్రాండ్‌లో పనిచేస్తున్నట్లు ఆ యువకుడు వెల్లడించాడు. ఆ సంస్థ మార్కెటింగ్ వ్యూహాలు, ప్రకటనల రూపకల్పన, కస్టమర్లను ఆకర్షించే విధానాల అభివృద్ధిలో తన పాత్ర కీలకమని పేర్కొన్నాడు. తన సహకారంతో ఆ బ్రాండ్ నెలవారీ ఆదాయం 35 లక్షల డాలర్ల స్థాయికి చేరినట్లు చెప్పుకొచ్చాడు. పనితీరు ఆధారంగా తన వేతనంలో 250 శాతం పెరుగుదలతోపాటు బోనస్ విధానంలో మార్పులు చోటుచేసుకున్నట్లు వెల్లడించాడు. ప్రస్తుతం తాను ఏడాదికి రూ.1.4 కోట్లు సంపాదిస్తున్నట్లు చెప్పాడు.

ఈ ఉదంతాన్ని కేవలం ఒక వ్యక్తి ఆదాయ విజయగాథగా మాత్రమే చూడకూడదు. మారుతున్న అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లో నైపుణ్యాల ప్రాధాన్యాన్ని గమనించాలి. కంపెనీ ఆదాయ వృద్ధికి నేరుగా దోహదపడే నైపుణ్యాలను ఎంచుకోవాలి. ముఖ్యంగా ఏఐ ఆధారిత ఆటోమేషన్ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆ యువకుడు సూచిస్తున్నాడు. అయితే ఒక్కసారిగా సంపన్నులు కావాలనే తొందరపాటు ఆలోచన కంటే సహనం, నిరంతర అభ్యాసం, ఆచరణాత్మక అనుభవం ఎంతో ముఖ్యమని చెప్పాడు.

# స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ.. 4 శాతం పెరిగిన రియల్టీ సూచీ

**రియల్టీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు**

**31.61 పాయింట్లు పెరిగి 81,911 వద్ద ముగిసిన సెన్సెక్స్**

**44.30 పాయింట్లు లాభపడి 25,299 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ**

**ఏకంగా 4 శాతం లాభపడ్డ రియల్టీ సూచీ**

**నష్టపోయిన ఆటో రంగ షేర్లు**




దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాలతో ముగిశాయి. రియల్టీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి. ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడి లాభాలను పరిమితం చేసింది. సెన్సెక్స్ 31.61 పాయింట్లు పెరిగి 81,911.01 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 44.30 పాయింట్లు లాభపడి 25,299.35 వద్ద ముగిసింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు ప్రధాన సూచీల కంటే మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్-100 సూచీ 0.85 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 సూచీ 1.12 శాతం చొప్పున పెరిగాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ రియల్టీ సూచీ ఏకంగా 4 శాతం ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. పీఎస్‌యూ బ్యాంక్, మీడియా, బ్యాంక్ సూచీలు కూడా లాభపడ్డాయి. మరోవైపు నిఫ్టీ ఆటో సూచీ అత్యధికంగా నష్టపోయింది. నిఫ్టీ షేర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ గత రెండు మూడు ట్రేడింగ్ సెషన్లుగా పరిమిత శ్రేణిలో కదులుతున్నప్పటికీ, మొత్తం మీద సానుకూల ధోరణి కొనసాగుతోందని మార్కెట్ నిపుణులు తెలిపారు. సూచీ ఓవర్‌బాట్ స్థాయిలో ఉండటంతో స్వల్ప దిద్దుబాటుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. 25,000 పాయింట్ల వద్ద తక్షణ మద్దతు, 24,800 వద్ద కీలక మద్దతు ఉన్నాయని అంచనా వేశారు. పైవైపు 25,500 పాయింట్ల వద్ద నిరోధం ఎదురుకావచ్చని, ప్రస్తుతానికి 25,000-25,500 శ్రేణిలో కదలొచ్చని తెలిపారు.

## పెట్టుబడులే లక్ష్యం.. అభివద్ధే అజెండా

-మొదటిపేజీ తరువాయి

526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాలు తదితర అంశాలకు ఆమోదం లభించిందనీ వివరించారు. మరో రూ.7.30 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టులు నిర్మాణానికి సిద్ధమయ్యాయనీ స్పష్టం చేశారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో సంఖ్యా పరంగా 58 శాతం నిర్మాణ సన్నద్ధత దశకు చేరుకోవడం పారిశ్రామిక ప్రణాళిక అమలులో పురోగతిని సూచిస్తోందని ప్రజెంటేషన్‌లో వివరించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వెల్లడించారు. పునరుద్పాదక రంగంలో ఇప్పటికే 114 గిగావాట్ల సామర్థ్యానికి ఆమోదం లభించిందన్నారు. సోలార్ వెఫర్ తయారీ రంగంలోనూ భారీ పెట్టుబడులకు మార్గం సుగమమైందనీ తెలిపారు. 42 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ సామర్థ్యంతో పాటు 53 గిగావాట్ల ఇంగట్ వేఫర్ తయారీ సామర్థ్యానికి అనుమతులు ఇచ్చామని సీఎం చంద్రబాబు తన ప్రజంటేషన్ లో వివరించారు.ఎలక్ట్రానిక్స్, గహోపకరణాల తయారీ లో ఏటా రూ.4.20 లక్షల కోట్ల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రంగాల్లో ఇప్పటికే రూ.31,926 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రూ.50 వేల కోట్లు, అంతరిక్ష రంగంలో మరో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్నది ప్రణాళిక అని... ఐదో తరం యుద్ధవిమాన ప్రాజెక్టును కేవలం 36 రోజుల్లో గ్రౌండింగ్ దశకు తీసుకువచ్చినట్లు సీఎం వెల్లడించారు. డేటా సెంటర్ల ఏర్పాటులో నూ ఏపీ కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని వివరించారు. రాష్ట్రంలో 4.6 గిగావాట్ల డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చామనీ ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. అమరావతిని అత్యాధునిక సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో 250 ఎకరాల్లో క్వాంటం కంప్యూటింగ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. దక్షిణాసియాలో తొలి ప్రాజెక్టుగా అమరావతి క్వాంటం వ్యాలీని అభివద్ధి చేసి, 2027 ఫిబ్రవరి 3న ప్రారంభించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## తొలి రోజు రూ. 1.57 లక్షల కోట్ల పెట్టుబడులు

## విశాఖ సీఐఐ సదస్సు తొలిరోజు ఒప్పందాలు

-మొదటిపేజీ తరువాయి

కుదుర్చుకుంది.

**ఒప్పందాల వివరాలు..**

1. రష్మీ మెటలర్జికల్ -- రూ.18,500 కోట్లు పెట్టుబడి -- 10,000 ఉద్యోగాలు
2. రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ -- రూ.8,500 కోట్లు పెట్టుబడి -- 800 ఉద్యోగాలు
3. రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ -- 42 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
4. ఎన్.ఏ.ఎన్ మాగ్నెటెక్ -- 3,000 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
5. ఎన్.ఏ.ఎన్ సెలాక్స్ గ్రీన్‌మెట్ -- 1,800 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
6. వెల్‌స్పన్ గ్రూప్ -- 2,500 కోట్లు పెట్టుబడి -- 3,500 ఉద్యోగాలు
7. ఎవర్‌వోల్ట్ సోలార్ టెక్నాలజీ -- 2,350 కోట్లు పెట్టుబడి -- 1,200 ఉద్యోగాలు
8. మేఘా ఇంజినీరింగ్ -- ఇన్ఫ్రా -- 2,300 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
9. ఎం.ఈ.ఐ.ఎల్--ఎక్విప్‌మెంట్ స్కిడ్స్ -- 1,100 కోట్లు పెట్టుబడి -- 2,500 ఉద్యోగాలు
10. మేఘా ఇంజినీరింగ్ -- ఇన్ఫ్రా -- 36,000 కోట్లు పెట్టుబడి -- 8940 ఉద్యోగాలు
11. హీరో మోటర్ కార్ప్ -- 1,457 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
12. పిఫైజర్ హెల్త్ కేర్ -- రూ.983 కోట్లు పెట్టుబడి -- 150 ఉద్యోగాలు
13. బ్లూజెట్ హెల్త్ కేర్ -- 500 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
14. ట్రైఫోస్ పవర్ -- రూ.500 కోట్లు పెట్టుబడి -- 200 ఉద్యోగాలు
15. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 300 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
16. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 250 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
17. సిటోటో డిజిటల్ పర్సనాలిటీ -- 250 కోట్లు పెట్టుబడి -- 230 ఉద్యోగాలు
18. ప్రీమియర్ ఎనర్జీస్ -- 100 కోట్లు పెట్టుబడి -- 75 ఉద్యోగాలు
19. డెల్టాక్స్ -- 42 కోట్లు పెట్టుబడి -- 110 ఉద్యోగాలు
20. క్లీన్ మాక్స్ ఇన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ -- 41,000 కోట్లు పెట్టుబడి -- 600 ఉద్యోగాలు
21. రేస్ పవర్ -- 9,660 కోట్లు పెట్టుబడి -- 500 ఉద్యోగాలు
22. రేస్ ఫ్యూయల్స్ -- 3,000 కోట్లు పెట్టుబడి -- 80 ఉద్యోగాలు
23. యునైటెడ్ టెలికామ్స్ -- 9,053 కోట్లు పెట్టుబడి -- 1,200 ఉద్యోగాలు
24. ఎం.ఎన్.ఎల్ సొల్యూషన్స్ -- 750 కోట్లు పెట్టుబడి -- 500 ఉద్యోగాలు
25. క్లారస్ ఎనర్జీ -- 100 కోట్లు పెట్టుబడి -- 50 ఉద్యోగాలు
26. ఫ్యాబ్రిక్ -- 4,300 కోట్లు పెట్టుబడి -- 10,000 ఉద్యోగాలు
27. ఎస్.ఎల్.ఎన్ కాఫీ -- 2,500 కోట్లు పెట్టుబడి -- 1,400 ఉద్యోగాలు
28. మానే గ్లోబల్ -- 120 కోట్లు పెట్టుబడి -- 250 ఉద్యోగాలు
29. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ -- 140 కోట్లు పెట్టుబడి -- 140 ఉద్యోగాలు
30. ది పార్క్ హోటల్ -- 115 కోట్లు పెట్టుబడి -- 150 ఉద్యోగాలు

జీఓ ఎక్సేంజ్ ద్వారా ఒప్పందాలు..

31. ఎం వెంకటరావు ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ -- 3,078 కోట్లు పెట్టుబడి -- 1,300 ఉద్యోగాలు
32. జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్స్ -- 1,533 కోట్లు పెట్టుబడి -- 250 ఉద్యోగాలు
33. ఓషిఆర్ గ్రీన్ ఫ్యుయిల్స్ -- 616 కోట్లు పెట్టుబడి -- 130 ఉద్యోగాలు
34. రెసల్వెన్ టూ ఎనర్జీ -- 980 కోట్లు పెట్టుబడి -- 250 ఉద్యోగాలు
35. గ్రాండ్ తిరుపతి హోటల్స్ -- రిసోర్ట్స్ -- 188 కోట్లు పెట్టుబడి -- 851 ఉద్యోగాలు.

## 'సీమ'లో ప్రాజెక్టును ఏర్పాటు చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే తమ సంస్థ మూడు ప్రాజెక్టులను నిర్వహిస్తోందని తెలిపారు. 2025 పార్టనర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో 1 గిగా వాట్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివద్ధి కోసం రిసాల్వెన్ ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుందని అన్నారు. జెలెస్ట్రా ఎస్‌పీవీ అయిన గనేకో త్రీ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కు 180 మెగావాట్ల విండ్, 120 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టుతో కూడిన 300 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మెసర్స్ రిసాల్వెన్ టూ ఎనర్జీ అనే వారి ఎస్‌పీవీకి 75 మెగావాట్ల విండ్, 75 మెగావాట్ల సోలార్ సామర్థ్యాలతో కూడిన 100 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును (రూ.980 కోట్లు) ప్రభుత్వం మంజూరు చేసింది, ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రారంభించాల్సి ఉందన్నారు. రిసాల్వెన్ సంస్థ ఆంధ్రాలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.

## ఒకేరోజు రూ.1400 తగ్గిన బంగారం ధర..

## 1.86 లక్షలకు దిగొచ్చిన వెండి..!

దేశీయ మార్కెట్లో బంగారం వెండి ధరలు దిగి వస్తున్నాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు, వడ్డీరేట్ల పెంపు అంచనాల కారణంగా అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి లోహాల నుంచి పెట్టుబడులు వెనక్కి మళ్లుతున్నాయి. ఆ ప్రభావంతో దేశీయ మార్కెట్‌లో వెండి, బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇవాళ (గురువారం) ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ విపణిలో 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,350కు చేరింది. క్రితం రోజుతో పోలిస్తే బంగారం ధర ఏకంగా రూ.1400 తగ్గింది. ఇక కిలో వెండి ధర రూ.1,86,550 పలికింది. బుధవారంతో పోలిస్తే వెండి ధర దాదాపు రూ.3 వేలకుపైనే తగ్గడం గమనార్హం. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 3,974 డాలర్‌లు, ఔన్సు వెండి ధర 51.48 డాలర్లు పలుకుతున్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో దిగిరావడం నవంబర్ 4 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి. ఇక మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో డిసెంబర్ డెలివరీకి బంగారం 10 గ్రాముల ధర రూ.1.38 లక్షలకు తగ్గింది. కేజీ వెండి ధర రూ.1.82 లక్షలకు దిగి వచ్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ వాల్యూ 19 నెలల గరిష్ఠానికి చేరింది. అంతర్జాతీయంగా బంగారం-వెండి లావాదేవీలు డాలర్లలోనే జరుగుతాయి. డాలర్ విలువ పెరిగినప్పుడు ఇతర దేశాల కరెన్సీల్లో బంగారం, వెండి కొనుగోలు ఖరీదైనదిగా

## శ్రీ సత్యసాయి జిల్లాలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అనధికార సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 12:** శ్రీ సత్యసాయి జిల్లా - పుట్టపర్తి కేంద్రంగా నూతన జిల్లా ఏర్పడిన నేపథ్యంలో, జిల్లాలో ఎస్.సి (రాజ) మరియు ఎస్.టి (రా) లపై జరిగే అత్యాచారాలను మరియు వారిపై చూపే వివక్షతను అరికట్టేందుకు జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీని కొత్తగా ఏర్పాటు చేయడానికి నిర్ణయించడమైనదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో మొత్తం 08 మంది అనధికార సభ్యులను నియమించనున్నారు.ఎస్.సి మరియు ఎస్.టి వర్గాల నుండి 05 మంది అనధికార సభ్యులు. ఇతర కులాల (ఓ.సి, బి.సి, మైనారిటీ) నుండి సమాజ సేవలో గుర్తింపు కలిగి, ఎన్జీఓ లతో కలిసి పనిచేసిన అనుభవం ఉన్న 03 మంది అనధికార సభ్యులు.

**అర్హతలు మరియు నిబంధనలు:**
ఎస్.సి, ఎస్.టి సంక్షేమంలో పాల్గొనదలచిన ఎస్.సి/ఎస్.టి దరఖాస్తుదారులు మరియు ఇతర కులాలకు చెందిన దరఖాస్తుదారులు తప్పనిసరిగా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి.ఇతర కులాల నుండి దరఖాస్తు చేసుకునే వారు సమాజ సేవలో పేరు ప్రఖ్యాతులు గడించి, ఎన్జీఓ లతో కలిసి పనిచేసిన వారై ఉండాలి.దరఖాస్తుదారులపై ఎటువంటి పోలీసు కేసులు నమోదై ఉండకూడదు. ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పుట్టపర్తి పట్టణంలోని వెస్ట్ గేటుకు సమీపంలో గల దీన జనోద్ధరణ భవనము సముదాయములోని జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ మరియు సాధికారత కార్యాలయము (రూమ్ నెంబర్ '5' మరియు '6') నందు సమర్పించవలెను.

## గడువులోగా రీసర్వే లక్ష్యాలను పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్**




**అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 12:** శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం అత్యంత వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రీసర్వే పనుల పురోగతిపై ప్రత్యేక పర్యవేక్షణ మరియు సమీక్షా సమావేశం భౌతికంగా నిర్వహించబడింది. ఈ సమీక్షా సమావేశంలో క్షేత్రస్థాయిలో రీసర్వే పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులు సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన రీసర్వే షెడ్యూల్‌కు అనుగుణంగా ఎక్కడా జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రెవెన్యూ మరియు సర్వే విభాగాల అధికారులందరికీ స్పష్టమైన సూచనలు ఇవ్వబడ్డాయి.వచ్చే డిసెంబర్ నెలలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా నిర్దేశించుకున్న గ్రామాల వివరాలను ఈ నెల 20వ తేదీ లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పోర్ట్ చేయాలని ఆదేశించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 3 డిఫెక్టివ్ గ్రామాలలో సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్కరించి, పట్టాదారు పాస్ పుస్తకాల (రాదీ) పంపిణీ ప్రక్రియను వంద శాతం తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీఓలు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, అన్ని డివిజనల్ ఖాజ సిబ్బంది, సంబంధిత మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు,గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించండి

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష
పుట్టపర్తి కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తినవంబర్ 12:** రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థలు (ఖూదీం) మరియు గ్రామ పంచాయతీల రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (రాజుజ) అనిల్ చంద్ర పునేఠ, గురువారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని ఏపీ ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,జనరల్ అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకులు (జుఞజూవఅఉఙబతీవ ూఎంవతీజవతీం), జిల్లా పంచాయతీ అధికారులు (ఖూాం) మరియు ఆయా పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లతో ఆయన మాట్లాడారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ. శ్యామ్ ప్రసాద్,అదనపు ఎస్పి అంకిత సురాన పాల్గొని, జిల్లాలో ఎన్నికల సన్నద్ధతకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన సంబంధిత ఎన్నికల విభాగ అధికారులు, పోలీసు మరియు పురపాలక అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల్లో సత్తా చాటిన అనంతపురం నాల్గవ పట్టణ కానిస్టేబుల్ కుమారుడు...

'మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిన చిన్నారిలను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్
హర్యానాలో జరిగిన 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం.. లాంగ్‌జంప్‌లో రజత పతకం
'మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిన మరో చిన్నారి
చిన్నారుల ప్రతిభకు ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 12** అనంతపురం ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ పి. హిమావంత్‌రెడ్డి కుమారుడు హర్యానాలోని రోతక్‌లో నిర్వహించిన ఒలింపిక్ నేషనల్ గేమ్స్ 2026--27లో ప్రతిభ చాటాడు. 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, లాంగ్‌జంప్‌లో రజత పతకం సాధించి జాతీయ స్థాయిలో సత్తా చాటాడు.
అదేవిధంగా హిమావంత్‌రెడ్డి కుమార్తె బానుజ తిరుపతిలో ఇటీవల నిర్వహించిన 'నాట్యనీరాజనం--2' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి 'మెరిట్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించింది. ఇద్దరూ తమ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో కలిసి లిజిల్లా ఎస్పీ పి. జగదీష్ ని కలిశారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఎస్పీ వారికి పతకాలు ధరింపజేసి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు. పోలీసు విధులు నిర్వహిస్తూ పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తున్న హిమావంత్‌రెడ్డి కుటుంబాన్ని ఎస్పీ అభినందించారు. క్రీడలు, కళలు, విద్య తదితర రంగాల్లో పిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఈ చిన్నారులు అంతర్జాతీయ వేదికపై కూడా విజయాలు సాధించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దివ్య ధ్యాన సందేశం భోదించిన శ్రీ మతి ఎస్. అరుణ



**అంకుశం న్యూస్ దర్మవరం నవంబర్ 12** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం పోట్లమర్రి గ్రామంనందు శ్రీ బ్రహ్మర్షి పితామః డాక్టర్ సుభాష్ పత్రీజీగారు మరియు స్వర్ణమాల పత్రి మేడం గారి దివ్య ఆశీస్సులతో శ్రీ ఋష్యశృంగ మహాముని పిరమిడ్ ధ్యాన మందిరం నందు 12-11-2026 గురువారం ధర్మవరం సీనియర్ మాస్టర్ అరుణా మేడం గారు ఆత్మగ్నాన సందేశాన్ని అందించారు అలాగే ధ్యానులందరిచేత సామూహిక ధ్యానాన్ని చేయించారు ద్యానులందరు వారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమం లో పోట్లమర్రి పిరమిడ్ సొసైటీ బృందం వారు పాల్గొన్నారు

## ధర్మవరం పట్టణం రాజేంద్ర నగర్ 42 వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డులో విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి, ప్రజల సౌకర్యార్థం నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీ రామ్ గారి సూచనలతో,వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నాము.అని ముత్తుకురు బీబీ 42 వ వార్డ్ కౌన్సిలర్ గురువారం తెలిపారు

## ధర్మవరం ఎంపీపీ పదవిని మహిళకే కేటాయించాలి

టీడీపీ నాయకత్వానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ డిమాండ్
రిజర్వేషన్లతో సంబంధం లేకుండా జనరల్ స్థానాల్లోనూ మహిళలకు అవకాశం కల్పించాలి



**అంకుశం న్యూస్ ధర్మవరం,నవంబర్ 11** ధర్మవరం మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పదవిని మహిళకే కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం ధర్మవరంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళా సాధికారత గురించి ప్రసంగాలకే పరిమితం కాకుండా, ఆచరణలోనూ మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించాలని అన్నారు. చట్టబద్ధమైన రిజర్వేషన్ల ద్వారా మాత్రమే మహిళలకు పదవులు కేటాయించడం కాకుండా,జనరల్ స్థానాల్లో సైతం మహిళలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
మహిళలను కేవలం ఓటర్లుగా,ఎన్నికల ప్రచారంలో పాల్గొనే వారిగా మాత్రమే చూడకుండా,పాలనా వ్యవహారాల్లోనూ వారికి సముచిత స్థానం కల్పించాలని సూచించారు. మండల స్థాయిలో కీలకమైన ఎంపీపీ పదవిని మహిళకు కేటాయించడం ద్వారా మహిళల పట్ల తమకు ఉన్న నిబద్ధతను టీడీపీ నాయకత్వం నిరూపించుకోవాలని కోరారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లతో పాటు, రాజకీయంగా కూడా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో బీఎస్పీ ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు.ధర్మవరం ఎంపీపీ పదవిని మహిళకు కేటాయించే వరకు బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఈ డిమాండ్‌ను బలంగా ముందుకు తీసుకెళ్తామని సాకే వినయ్ కుమార్ తెలిపారు.

## ఏపీ పెవిలియన్ ఎంఎస్ఎంఈ ప్రదర్శనను వీక్షించిన మంత్రి లోకేష్...




**అంకుశం న్యూస్,ఆంధ్రప్రదేశ్,నవంబర్:12** విశాఖపట్నం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ప్లీనరీ హాల్ లో ఏర్పాటుచేసిన ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈ ప్రదర్శనను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వీక్షించారు. ఈ సందర్భంగా ఏపీ సాంస్కృతిక, కళారంగ వైభవాన్ని చాటిచెప్పేలా ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను మంత్రి సందర్శించారు. అరకు కాఫీ రుచి చూశారు. రాజధాని అమరావతి టవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరుపతి, విశాఖపట్టణం, అమరావతి ఎకనామిక్ రీజియన్లలో చేస్తున్న అభివృద్ధిని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ ఎంపీ భాష్యం ప్రవీణ్, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ పత్రీజీ జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12** శ్రీ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ గారి ఆశీస్సులతో ధర్మవరం దివ్య ధర్మ పిరమిడ్ ధ్యాన మందిరం నందు శ్రీ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.పత్రిజీ ఆశయాలు అందరూ నిజం చేయాలని వారు పిలుపు నిచ్చారు.ప్రతిరోజు 5 గంటల నుండి 6 గంటల వరకు ధ్యానము తర్వాత 7 గంటల వరకు సజ్జన సాంగత్యం జరుగుతుంది అందరూ ఆహ్వానితులే పిరమిడ్ స్పిరీచ్యువల్ సొసైటీ బృందం ధర్మవరం మరియూ దివ్య ధర్మ పిరమిడ్ సెంటర్ వ్యవస్థాపకులు ఎమ్. వెంకటస్వామి తెలిపారు

## ధర్మవరం టీడీపీ నాయకులు గొర్తి మహేష్ చౌదరి కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 12** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఐఐ సమ్మిట్ కోసం విశాఖపట్నం వెళుతూ హైదరాబాద్ లో జరిగిన ధర్మవరం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ గోర్తి మహేష్ చౌదరి గారి కుమారుడు శ్రీతేజ - మౌనికల నిశ్చితార్థ వేడుకకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు హాజరయ్యారు. హైదరాబాద్ నార్సింగిలో జరిగిన ఈ వేడుకలో మంత్రిగారు పాల్గొని, కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ గారికి మరియూ ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ కు సీనియర్ నాయకులు చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులకు ధర్మవరం టీడీపీ నాయకులు గొర్తి మహేష్ చౌదరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జామపండు కోసిందని ఆరేళ్ల చిన్నారిపై దాడి

**దాడి చేసిన లక్ష్మమ్మ పై కేసు నమోదు చేసిన పోలీసులు**



**అంకుశం న్యూస్,పరిగి, నవంబర్: 12:** శ్రీ సత్యసాయి జిల్లా,పరిగి మండలం, ఊటుకూరు గ్రామంలో జామపండు కోసిందనే నెపంతో చిన్నారిపై వృద్ధురాలు దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే ఊటుకూరు గ్రామానికి చెందిన సలీం భాను దంపతుల కుమార్తె అల్ఫియా అనే ఆరేళ్ల చిన్నారి పై దాడి చేసిన లక్ష్మమ్మ.ఈ ఘటనలో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి.తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు చిన్నారికి అనంతపురం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో తలకు సర్జరీ చేశారని లక్ష్మమ్మ పై పోలీసులు కేసు నమోదు చేశారని అలాగే మంత్రి సవితమ్మ పాపకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు.

## ధర్మవరం యువకుడి ప్రమాద ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ స్పందన..

**ప్రమాదంలో గాయపడిన ధర్మవరం యువకుడికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు..**
**బాధిత కుటుంబానికి హరీష్ బాబు పరామర్శ**



**అంకుశం న్యూస్ ధర్మవరం, నవంబర్ 12:--** అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మవరం, శాంతినగర్‌కు చెందిన మోహనకృష్ణ (23) తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించారు. మదనపల్లిలో చికిత్స పొందుతున్న మోహనకృష్ణతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో మాట్లాడి యువకుడికి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా బాధిత యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పాలని తన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబును ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు కగ్గోలు హరీష్ బాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, టీడీపీ నాయకులు రాళ్లపల్లి బాబు, లతో కలసి శాంతినగర్‌లోని మోహనకృష్ణ నివాసానికి వెళ్లి ఆయన తల్లిదండ్రులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, యువకుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మోహనకృష్ణకు మెరుగైన వైద్యం అందుతోందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని, మంత్రి సత్యకుమార్ యాదవ్ అండగా ఉంటారని భరోసా కల్పించారు. మోహనకృష్ణకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని హరీష్ బాబు తెలిపారు.

# బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలకు అడ్డుకట్ట వేయాలి



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 11:** శ్రీ సత్యసాయి జిల్లాలో బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భధారణలను పూర్తిస్థాయిలో నివారించేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాల్ నందు జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తు దెబ్బతింటున్నాయని, చిన్న వయస్సులో గర్భధారణ కారణంగా తల్లీబిడ్డల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో బడి మానేసిన బాలికలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌమార బాలికల ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం ఇటువంటి వివాహాలకు సహకరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా జిల్లా బాలల సంరక్షణ విభాగానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ బాల్య వివాహాల మరియు బలవంతపు వివాహాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "మేము సైతం -- బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేతన " కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1,000 మంది పాల్గొని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తమ మద్దతును తెలియజేస్తూ బాండ్లను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు మరియు వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ బాలల రక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో పనిచేసి శ్రీ సత్యసాయి జిల్లాను సంపూర్ణ బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ప్రమీల,డిఎండహెచ్ఓ ఫైరోజా బేగం,డిఇఓ కిష్టప్ప, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి హరికృష్ణ,డిసిపిఓ మహేష్, ఆర్డీటీ మహిళ సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు వీరనారాయణ,రామన్న, వివిధ శాఖల అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కపిలతీర్థంలో వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం ప్రారంభం



**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 12** కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా విశేష పూజలు, హోమాలు తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యాగశాలలో విశేష పూజలు, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు హోమం, సహస్రనామార్చన, విశేష దీపారాధన నిర్వహించనున్నారు. శుక్రవారం కూడా హోమం కొనసాగనుంది. గృహస్తులు రూ.500 చెల్లించి ఒకరోజు హోమంలో పాల్గొనవచ్చు. పాల్గొనే వారికి ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీమతి కుమారి దేవి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జనాభా గణన ప్రక్రియ బాధ్యతాయుతంగా చేపట్టాలి..

**- : డిఆర్ఓ ఏ.మలోల..**





**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 12 :** భారతదేశ జనాభా గణన - 2027 కార్యక్రమంలో భాగంగా జనాభా గణన ప్రక్రియ బాధ్యతాయుతంగా చేపట్టాల్సి ఉందని డిఆర్ఓ ఏ.మలోల పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని జేఎస్టీయూలో ఉన్న డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ మీటింగ్ హాల్లో భారతదేశ జనాభా గణన - 2027 కార్యక్రమం కింద ఫీల్డ్ ట్రైనర్స్ కి శిక్షణ నిర్వహించారు. ఈరోజు నుంచి 18వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనుండగా, మాస్టర్ ట్రైనర్లు సెన్సెస్ యాక్ట్, జనాభా డెమోగ్రఫికల్ లక్షణాలు, కుటుంబంలో వ్యక్తులు, యజమాని పేరు, బంధువులు, సామాజిక లక్షణాలు, వృత్తి అక్షరాస్యత, పని, శారీరక, మానసిక వైకల్యాలు, జనాభా వలసలు, జాతీయత, తదితర అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. రేపు, ఎల్లుండి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు జేఎస్టీయూలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ?వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానున్న జనాభా గణన ప్రక్రియకు సంబంధించి సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, పెద్దలు, చిన్న పిల్లలు అనే తేడా లేకుండా అందరినీ ఈ సర్వే పరిధిలోకి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి పూర్తి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే విజయవాడ, వైజాగ్ తదితర ప్రాంతాలలో మాస్టర్ ట్రైనీలకు మరియు అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు త్వరలోనే మండల మరియు మున్సిపల్ స్థాయిలో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించబడతాయన్నారు. ప్రతి ఒక్క కుటుంబం వద్దకు ఎన్యుమరేటర్లు నేరుగా వచ్చి వివరాలు సేకరిస్తారని, కాబట్టి శిక్షణ సమయంలో ప్రతి సిబ్బంది ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని, సరైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. జనాభా లెక్కల ద్వారా దేశంలో నివసిస్తున్న ప్రజల సంఖ్య, గృహాల వివరాలు, అక్షరాస్యత రేటు, పేదరిక నిర్మూలన మరియు జనాభా వృద్ధి రేటు వంటి పూర్తి వివరాలు స్పష్టంగా తెలుస్తాయన్నారు. భవిష్యత్ లో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలన్నా, ఎన్నికల నియోజకవర్గాలను నిర్ణయించాలన్నా, పేదరిక నిర్మూలన పథకాలను అమలు చేయాలన్నా ఈ జనాభా లెక్కల డేటా అత్యంత కీలకం అని అన్నారు. ?క్షేత్రస్థాయిలో పనిచేసే అన్ని స్థాయిల అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఎంతో బాధ్యతాయుతంగా తీసుకోవాలన్నారు. శిక్షణ సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకొని, సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బరిహోస మాట్లాడుతూ 2027 జనాభా గణన అనేది ఒక అత్యంత ముఖ్యమైన జాతీయ ప్రక్రియ అని అన్నారు. ఈ జనాభా గణన డేటా యొక్క కచ్చితత్వం మరియు విశ్వసనీయత అనేది డేటా నాణ్యతపై, అలాగే ఎన్యుమరేటర్లు (గణనదారులు) మరియు సూపర్వైజర్లకు అందించే శిక్షణపై ఆధారపడి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ జనాభా గణనకు సంబంధించిన కాన్సెప్ట్స్, నిర్వచనాలు, సూచనలు మరియు విధానాలను స్పష్టంగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చేటప్పుడు ఎలాంటి పొరపాట్లు లేదా సందేహాలు లేకుండా స్పష్టంగా వివరించగలగాలన్నారు. శిక్షణ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, శిక్షణ కేవలం ప్రశ్నలను చదివి వినిపించడంతో సరిపెట్టకూడదని, ?ప్రతి ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్ ఇంటింటికి తిరిగి ప్రశ్నలు ఎలా అడగాలో, వివరాలు ఎలా సేకరించాలో, సమాధానాలు ఎలా రాబట్టుకోవాలో పూర్తిగా అర్థం చేసుకునేలా ట్రైనర్ శిక్షణ ఇవ్వాలన్నారు. గృహ యజమానులతో ఎన్యుమరేటర్లు ఓపికగా మాట్లాడేలా వారిని మానసికంగా సన్నద్ధం చేయాలని, కొంచెం సమయం మరియు ఓపిక అవసరం కాబట్టి, కుటుంబ సభ్యులతో మమేకమయ్యేలా శిక్షణలో నేర్పించాలన్నారు. ఫీల్డ్ లెవెల్‌లో ఎటువంటి తప్పులు జరగకుండా, ఖచ్చితమైన డేటా సేకరించేలా ట్రైనర్లు తగిన శిక్షణ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మొబైల్ యాప్‌ల వినియోగంపై ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ?ట్రైనర్లు సెన్సర్స్ విధులకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి మొబైల్ యాప్‌లో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను జనరేట్ చేయడం మరియు వాటిని ఎలా ఉపయోగించాలో ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ద్వారా నేర్పించాలన్నారు. శిక్షణ సమయంలో ఎవరికైనా ఎలాంటి సందేహాలున్నా మా సాంకేతిక బృందం, మాస్టర్ ట్రైనర్లు మరియు డిసిఓ అధికారులు అందుబాటులో ఉంటారు కాబట్టి వాటిని నివృత్తి చేసుకోవచ్చన్నారు. 2027 జనగణనలో మన ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటిని, ప్రతి సభ్యుడిని ఎలాంటి మినహాయింపులు, డూప్లికేషన్లు లేకుండా కవర్ చేయడం చేయాలన్నారు. జనగణన సమయంలో సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని, ఈ సమాచారాన్ని ఎవరితోనూ షేర్ చేయకూడదన్నారు. ట్రైనర్లందరూ మీ బాధ్యతలను అంకితభావంతో, నిబద్ధతతో నిర్వర్తించాలని కోరుతున్నామన్నారు. పూర్తి కవరేజ్, ఖచ్చితమైన డేటా సేకరణ మరియు సమయానికి పనులు పూర్తి చేయడం ద్వారా 2027 జనభా గణనను విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ ఏసి డిహారి, సెన్సెస్ స్టాటిటికల్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్, సిపిఓ బాలాజీ నాయక్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, సెన్సెస్ డిటి మధుసూదన్ రావు, మాస్టర్ ట్రైనర్లు కిరణ్, జిఎల్ఎన్.ప్రసాద్, ఫీల్డ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## టికెట్లు అమ్ముకొన్నట్లు నిరూపిస్తే రెండు పదవులకు రాజీనామా చేస్తా...!

**బల్ల క్రింద చేతులుపెట్టే అలవాటు మీది, నాదికాదు**

**- బద్వేల్ టీడీపి ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**



**పోరుమామిళ్ల/ బద్వేల్, నవంబర్ 12(అంకుశం పత్రిక):** ఎంఎల్సీ గోవిందరెడ్డి చేసిన ఆరోపణలను బద్వేల్ నియోజకవర్గం టీడీపి ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గురువారం బద్వేల్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తిప్పి కొట్టారు. నేను ఇప్పటికీ, ఎప్పటికే వీరారెడ్డి అభిమానినే అన్నారు. పార్టీ ఆదేశిస్తే విజయమ్మ, రితేస్ రెడ్డి క్రింద పనిచేస్తా అన్నారు. నేనుకాదు వెన్నుపోటుదారున్ని, మీరే అన్నారు. శివరామ కృష్ణారావు రాజశేఖర్ రెడ్డి వద్దకు నిన్ను తీసుకెళ్లి పరిచయం చేస్తే నీవు ఎలా ఆయనకు వెన్నుపోటు పొడిచి, కుట్రలు, కుతంత్రాలు చేసి 25 యేండ్లు బద్వేల్ నియోజకవర్గాన్ని ఎలా పాలించావో అందరికీ తెలుసు అన్నారు. విద్యావంతుడివి, ఉన్నత ఉద్యోగం చేసిన వ్యక్తివి ఇలా దిగజారి ప్రవర్తించడం నీకు తగదు అన్నారు. రూపాయి ఖర్చు పెట్టకుండా నీవు చేసే నీచ, నికృష్టపు రాజకీయం వల్లనే నేడు నీకు ఈ పరిస్థితి దాపురించింది అన్నారు. బద్వేల్ మున్సిపాలిటీలో ఏ ఒక్క కౌన్సిలర్ తో అయినా నేను ముడుపులు తీసుకున్నట్లు, టికెట్లు అమ్ముకొన్నట్లు నిరూపిస్తే డీసీసీబి పదవికి, ఇంచార్జ్ పదవికి రాజీనామా చేస్తా అన్నారు. తెలుగు గంగ ఎడమ కాలువ,కుడి కాలువకు సంబంధించి షూ కంపెనీ వద్ద నీవు సొమ్ములు తీసుకోలేదా అని నిలదీశారు. ఉద్యోగం చేసి వచ్చావ్...బల్ల క్రింద చేతులు పెట్టే అలవాటు నీకుంటుందిగాని నాకు కాదు అని తీవ్ర విమర్శ చేశారు. నీ స్వంత మండలం అయిన కాశినాయనలో నీవు ఎందుకు పోటీ చేయలేదు, ఎందుకు గెలిపించుకోలేదు అని నిలదీశారు. నేను ముందే చెప్పానుకదా...నాలుగు జడ్పీటీసీలు గెలవపోతున్నాం అని. నేను టీడీపి ఇంచార్జ్ గా వచ్చి నాలుగు నెలలే అయింది, సీనియర్ నాయకులందరికీ పదవులు వచ్చేలా కష్టపడ్డాను, మరినీవు నీవద్దవున్న ఒక్క సీనియర్ నాయకుడికి అయినా పదవి ఇచ్చి గౌరవించావా అని ప్రశ్నించారు. పదవులు అమ్ముకొనే అలవాటు మీకు ఉందిగానీ, నాకు లేదు అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎంఎల్సీ గోవింద రెడ్డిపై నిప్పులు చెరిగారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన హరిత ఫౌండేషన్




**పోరుమామిళ్ల / కాశినాయన, నవంబర్ 12(అంకుశం పత్రిక):** డాక్టర్ ఫణి రాజకుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ బండి పరిమళ జ్యోతి నేత్రుత్వంలో కాశి నాయన మండలంలోని బాలరాజుపల్లె మిద్దెల, చెన్నవరం ప్రాథమిక పాఠశాలలతో పాటు పోరుమామిళ్ల మండలంలోని నర్సింగుపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని పరిమళ జ్యోతి తెలిపారు. మిద్దెల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం చాలా ఆనందంగా ఉంది. నోట్ బుక్స్ కేవలం రాసుకోవడానికి ఉపయోగించే సాధనాలు మాత్రమే కాదు.. విద్యార్థుల ఆలోచనలకు, సృజనాత్మకతకు, విజ్ఞానాభివృద్ధికి దోహదపడే వనరులు అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్య ప్రధాన మార్గమని పేర్కొన్నారు. విద్యతోపాటు విజ్ఞాన సృజనాత్మకత పర్యావరణ పరిరక్షణ వంటి చిన్న రంగాల్లోనూ హరిత ఫౌండేషన్ సేవలను మరువలేం అన్నారు. విద్యార్థికి నోట్ బుక్ అందించడం అంటే అతని చేతిలో చదువును మాత్రమే కాదు, విజయాన్ని సాధించే అవకాశాన్ని అందించడం అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం హరిత ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమూల్యమైనవి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు హరిత ఫౌండేషన్, ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ కు, హరిత ఫౌండేషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

## చీడపీడల నివారణపై రైతులకు అవగాహన



అంకుశం న్యూస్ విడపనకల్ నవంబర్ 12 : సాగు చేసిన పంటలపై చీడపీడల నివారణకు సంబంధించి రైతులు అప్రమత్తంగా ఉండాలని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు.గురువారం మండల పరిధిలోని పోలికి,హంచనహాల్ , గ్రామాలలో రైతులు సాగుచేసిన పప్పు శనగ పొలాలను సందర్శించి రైతులకు చీడపీడలపై సూచనలు సలహాలు అందించారు.ప్రస్తుతం పప్పు సెనగ పంటను శనగపచ్చ పురుగు ఆశిస్తుందని కావున దీని నివారణకు కోరాజెన్ -- 0.4 మి.లీ./లీటరు నీటికి,
ఇండోక్సాకార్బ్ -- 1 మి.లీ./లీటరు నీటికి. కలిపి పిచికారి చేసినట్లయితే మొక్క దశలోనే పురుగును సమూలంగా నాశనం చేయవచ్చని తెలిపారు. వ్యవసాయ పంట పొలాలలో పురుగుల నివారణకు వెంటనే వ్యవసాయ అధికారులు సంప్రదించి సూచనలతో సలహాలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సంపత్,లోకేష్,సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో కూటమి విజయదుందుభి 100% స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం ఎమ్మెల్యే యంఎస్.రాజు



**అంకుశం న్యూస్,మడకశిర, నవంబర్ :12** మడకశిర మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కూటమి కైవసం చేసుకోవడంతో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా సాగింది.ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహాన్ని చాటుకున్నారు.ఈ ఘన విజయం ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి, అభివృద్ధి మరియు సంక్షేమ పాలనకు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు కూటమికి అండగా నిలిచిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన మడకశిర ఎమ్మెల్యే యంఎస్. రాజు